## 23 వ అధ్యాయము

# మత సంస్కారములు

యేసు ప్రభువు సంఘానికి రెండు సంస్కారములు ఇచ్చాడు. అవి 1 నీటి బాప్తిస్మము (మత్తయి 28:19) మరియు ప్రభురాత్రి భోజనము (1 కొరింథీ 11:23-26) మొదటిగ మనము నీటి బాప్తిస్మము గురించి తెలుసుకుందాం.

క్రొత్త నిబంధన క్రింద ప్రతి విశ్వాసి మూడు రకాలైన బాప్తిస్మాన్ని పొందాలి. అవి క్రీస్తు సంఘంలోనికి బాప్తిస్మము, నీటి బాప్తిస్మము మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము. ఒక వ్యక్తి మారు మనస్సు పొందినప్పుడు క్రీస్తు సంఘంలోనికి సహజంగానే చేర్చబడినట్లు లెక్క మరియు క్రీస్తు సంఘములో సభ్యుడవుతాడు.

> మనమందరము ఒక శరీరములోనికి ఒక్క ఆత్మయందే (1 కొరింథీ 12:3, రోమా 6:3, ఎఫెసీ 1:22-23, కొలస్స1: 18, 24) బాప్తిస్మం పొందాం.

పరిశుద్ధ బాప్తిస్మము రక్షణ పొందిన తరువాత కలుగవలసిన అనుభవమైయున్నత. ప్రతి ఒక్క విశ్వాసికూడా ఈ బాప్తిస్మము పొందవలసియున్నది.

చివరగా ప్రతి ఒక్క విశ్వాసి కూడా మారు మనస్సు పొంది, యేసుని విశ్వసించినప్పుడు సాధ్యమైనంత త్వరలో నీటి బాప్తిస్మాన్ని పొందవలసి ఉంటుంది. క్రొత్త విశ్వాసి యొక్క విధేయతకు బాప్తిస్మము ప్రారంభమైయున్నది

> మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును (మార్కు 16:15-16).

బాప్తిస్మము పొందమని యేసు ఇచ్చిన ఆజ్ఞను ఆది సంఘం చాలా ప్రాముఖ్యమైనదిగా భావించినది. మార్పు పొందిన వెంటనే ఏ మాత్రం సంకోచించకుండా క్రొత్తవారు బాప్తిస్మము పొందవలెను. (అపొ 2:37-41, 8:12-16, 36-39, 9:17-19, 10:44-48, 16:31-33, 18:5-8, 19:1-5).

## బాప్తిస్మము గురించి వాక్యానుసారము కాని ఆలోచనలు

కొంతమంది నీటిని ఉపయోగించి చిలకరింపు బాప్తిస్మాన్ని ఇస్తారు ఇది సరియైనదేనా? క్రొత్త నిబంధన గ్రంథములో బాప్తీస్మము అనే పదం గ్రీకు భాషలోని **బాప్టీజో** అనే పదం అనువదింపబడినది. "ముంచుట" అని ఈ మాటయొక్క అర్థమైయున్నది. నీటి బాప్తిస్మము పొందినవారు చిలకరింపు బాప్తిస్మము కాకుండా నీటిలో ముంచబడే బాప్తీస్మాన్ని పొందవలెను. మనం నేర్చుకోబోయే క్రైస్తవ బాప్తిస్మము కూడా ఈ ముంచు పద్దతిని సమర్థించేదిగా ఉంది.

మరికొంతమంది చిన్న బిడ్డలకు బాప్తిస్మమును ఇస్తుంటారు కాని లేఖనములలో

పసిబిడ్డల బాప్తిస్మము గురించి ఉదాహరణలేమి మనకు కనిపించవు. ఇది వ్యక్తి బాప్తిస్మము పొందగనే మారుమనస్సు పొంది నట్లు అని బోధించే "తిరిగి జన్మింపజేయు బాప్తిస్మము" అనే తప్పుడు సిద్ధాంతము నుండి వచ్చినటువంటి బోధయైయున్నది. బాప్తిస్మానికి ముందు యేసు నందు విశ్వసించవలసియున్నదని బైబిలు స్పష్టంగా తెలియజేస్తుంది. కాబట్టి యేసు నందు విశ్వసించి మారు మనస్సు పొందుటకు అర్హులైన పిల్లలు మాత్రమే బాప్తిస్మమును తీసుకోవచ్చునుగాని పసిపిల్లలు మరియు చిన్నపిల్లలు తీసుకొనరాదు.

మరికొంతమంది, ఒక వ్యక్తి క్రీస్తు నందు నమ్మికయుంచినాసరే, నీటి బాప్తిస్మము పొందే వరకు ఆ వ్యక్తి రక్షించబడినట్లు కాదు అని బోధిస్తారు, వాక్య ప్రకారం అది నిజంకాదు. అపొ 10:44-48 మరియు 11:17లో ప్రకారం కొర్నేలి కుటుంబం నీటి బాప్తిస్మానికి ***ముందే*** వారు రక్షింపబడి పరిశుద్ధాత్మచే బాప్తిస్మం పొందారు అని గ్రహించవచ్చు. రక్షణ పొందినప్పుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మం ఎవరైనా పొందవచ్చు. ఒకటి మొదట రక్షణ పొందనిదే బాప్తిస్మం పొందటం అసాధ్యం.

మరికొంతమంది ప్రత్యేకమైన సూత్రం ప్రకారం బాప్తిస్మం పొందితేనేగాని రక్షింపబడడు అని బోధిస్తారు. బాప్తిస్మము పొందునప్పుడు అనుసరించవలసిన ప్రత్యేక ఆచార సాంప్రదాయాలు బైబిలులో తెలియజెప్పబడలేదు. ఉదాహరణకు కొంతమంది ''క్రీస్తు నామంలో''(అపొ 8:16) బాప్తిస్మం పొందితేనే తప్ప '' తండ్రి, కుమార పరిశుద్ధాత్మ నామంలో'' బాప్తిస్మం పొంది రక్షణ పొందినట్లు కాదు అని బోధిస్తారు (మత్తయి 28:19). చిన్న ఈగలని తీసివేసి ఒంటెలను మ్రింగివేస్తున్నట్లుగా ఈ ప్రజలు పరిసయ్యులలో ఉన్న భావాలను చూపిస్తున్నారు. ప్రపంచంలో సువార్త వినుటకు ఎదురుచూస్తూ ఉంటే బాప్తిస్మం పొందినప్పుడు ఏ పదాలు వాడాలి అనే అంశం మీద క్రైస్తవులు వాగ్వివాదాలు చేసుకోవడం శోచనీయమైన విషయం.

## బాప్తిస్మము యొక్క వాక్యానుసారమైన గురుతు

నీటి బాప్తిస్మము విశ్వాసి జీవితంలో ఎదురు పడిన అనేక విషయాలకు గురుతుగా కన్పిస్తుంది. మన పాపాలు కడిగివేయబడి, ఇప్పుడు దేవుని సన్నిధిలో పరిశుద్ధులముగా నిలువబడ్డామని గుర్తింపుగా ఉన్నది. పౌలు మార్పు తరువాత అననీయ పౌలు యొద్దకు పంపబడినప్పుడు ఇలా చెప్పాడు.

> కనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి
> ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది ***నీ పాపములను కడిగివేసికొనుమని***
> చెప్పెను (అపొ 22:16).

రెండవదిగా నీటి బాప్తిస్మము, అనేది క్రీస్తుతో మనము అతని మరణ, సమాధి పునరుత్థానములలో పాలుపంచుకుంటున్నట్లుగా సూచిస్తున్నది. మనము పాలు పంచుకుంటు మనము మార్పుచెంది క్రీస్తు శరీరములోనికి చేర్చబడినప్పుడు ఆ సమాధి నుండి మనం "క్రీస్తు లో'' ఉన్నట్లు గమనించాలి. ఎందుకంటే యేసు మనకు ప్రత్యామ్నాయమైయున్నాడు. అయన

మనకొరకు చేసిందంతా మనకొరకు దేవుడు దాచియుంచియున్నాడు. కాబట్టి "క్రీస్తులో" మనం మరణించి, పాతిబెట్టబడి క్రొత్తవ్యక్తులముగా ఆయనతో మనం పునరుత్థానులమైనాము.

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, అలాగే మనము నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి (రోమా 6:3-4).
>
> మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి (కొలస్స2:12)

బాప్తిస్మము పొందినప్పుడు ప్రతి విశ్వాసి ఈ ప్రాముఖ్యమైన సత్యాలను బోధించాలి మరియు క్రీస్తును విశ్వసించడం ప్రారంభించినప్పుడు సాధ్యమైనంత త్వరలోనే బాప్తిస్మము తీసుకొనేటట్లు ప్రోత్సహించాలి.

## ప్రభు రాత్రి భోజనము

ఈ ప్రభురాత్రి బోజనము పాత నిబంధనలోని పస్కా పండుగ నుండి ఉద్భవించినది ఐగుప్తు చెరలోనుండి ఇశ్రాయేలీయులను విడిపించిన రాత్రి ప్రభువు ప్రతి ఇంటిలో ఒక సంవత్సరపు గొఱ్ఱెపిల్ల వధించి ఆరక్తాన్ని ద్వారపు గుమ్మముపై చిలకరించాలని ఆజ్ఞాపించియున్నాడు. ఆ రాత్రి మరణ దూత ఆ దేశములో సంచరించినపుడు ఐగుప్తులోని తొలిచూలు బిడ్డను సంహరించాడు. కాని ఇశ్రాయేలీయుల ఇంటి మీద రక్తాన్ని చూచినప్పుడు ఆయన "దాటి వెళ్ళిపోయాడు".

అంత్రమాత్రమె కాకుండా, వారు వధించబడిన గొఱ్ఱెపిల్లను భుజించి పండుగ జరుపుకోవలసియున్నది. మరియు 7 రోజులు పులియని రొట్టెలు తినవలసియున్నది. ప్రతి సంవత్సరం ఇలా జరుపుకోవాలని దేవుని ఆజ్ఞ అయిఉన్నది (నిర్గ 12:1-28). అయితే ఈ యొక్క గొఱ్ఱె పిల్ల క్రీస్తుకు సాదృశ్యముగా కన్పిస్తుంది. అందుకు 1 కొరింథీ 5:7లో క్రీస్తు అను "పస్కా పశువు" వధింపబడెను అని వ్రాయబడిఉంది.

యేసు ప్రభువు " ప్రభురాత్రి భోజనాన్ని" ప్రారంభించినప్పుడు ఆయన మరియు ఆయన శిష్యులు పస్కా పండుగను జరుపుకొనుచున్నట్లు గమనించగలం. ఈ పస్కా పండుగ సమయంలోనే యేసు సిలువ వేయబడ్డాడు. (యోహాను 1:29)లో "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" అన్న పిలుపును ఆయన నిజంగా జరిపించియున్నాడు.

మనం తినే రొట్టె, త్రాగే ద్రాక్షరసం మనకొరకు విరుగగొట్టబడిన శరీరానికి మరియు మన పాపపరిహార నిమిత్తం కార్చబడిన ఆయన రక్తానికి సాదృశ్యమైయున్నవి:

> వారు భోజనము చేయచుండగా యేసు ఒక రొట్టెపట్టుకొని, దాని

నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసుకొని తినుడి, ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి-దీనిలోనిది మీరందరు త్రాగుడి, ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను. అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్ళిరి (మత్తయి 26:26-29)

అపొస్తలుడైన పౌలు ఈ విధంగా వివరిస్తాడు:

నేను మీకు అప్పగించిన దానిని ప్రభువువలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి-యిది మీ కొరకైన నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని-యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్తనిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీని చేయుడని చెప్పెను. మీరు ఈరొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు (1కొరింథీ 11:23-26).

## ఎప్పుడు మరియు ఎలా

ఎన్నిసార్లు మనం ఈ సంస్కార ఆరాధనలో పాలుపంచుకోవాలో లేఖనాలు తెలియజేయటంలేదు, కాని (1 కొరింథీ 11:20-34) ప్రకారం ఆది సంఘం తమ గృహాలలో కూడుకున్నప్పుడెల్లా దీనిని పూర్తి భోజనంగా ఆచరించినట్లు తెలుస్తుంది. ఈ ప్రభురాత్రి భోజనమును క్రీస్తు ఆచరించినప్పుడు దాని యొక్క పునాదులు పస్కా పండుగ నుంచి వచ్చి ఉన్నాయి కనుక ఆది సంఘం పూర్తి భోజనాన్ని అనుసరించేవారు. అలాగే ఇప్పుడు కూడా జరగాలి కాని అనేక సంఘాలు "మనుష్యులు చేసిన ఆచారాలను" అవలంభిస్తున్నారు.

మనము భయభక్తులతో ప్రభురాత్రి భోజన బల్లను సమీపించాలి. అయోగ్యమై ఇందులో పాల్గొనుట పెద్ద తప్పిదమైయున్నదని అపొస్తలుడైన పౌలు బోధించాడు. కాబట్టి యెవడు ఆయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను; అలాగు చేసి ఆ రొట్టెనుతిని ఆ పాత్రలోనిది

త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకై తినిత్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునై యున్నారు. చాలామంది నిద్రించుచున్నారు అయితే మనలను మనము విమర్శించుకొనినయెడల తీర్పు పొందక పోదుము. మనము తీర్పు పొందినయెడల లోకముతో పాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువుచేత శిక్షించబడుచున్నాము (1 కొరింథీ 11:27-32) ప్రభురాత్రి భోజనములో పాల్గొనేముందు మనలను మనమే పరిశీలన చేసి పరిశోధించుకోవాలి అని చెప్పబడుతోంది. ఆ సమయంలో ఏదైనా పాపాన్ని మనం కనుగొనినట్లయితే దానిని ఒప్పుకొని మార్పు చెందాలి. లేకపోతే మనము "ప్రభు యేసు శరీర రక్తముల చేత అపరాధులముగా ఎంచబడుతాము".

మనలను పాపముల నుండి విముక్తులను చేయుటకొరకు యేసు మరణించి తన రక్తాన్ని కార్చాడు. కాబట్టే ఒప్పుకొనని పాపములతో మనము క్రీస్తు శరీర రక్తాలకు సాదృశ్యమైన ప్రభు రాత్రి భోజనములో పాల్గొనరాదు. ఒక వేళ మనం పాల్గొనినట్లయితే ఆయన ఉగ్రతలో మనం పాలిభాగస్థులమైనట్లు. అనారోగ్యము మరియు అకాల మరణము కొరింథీ క్రైస్తవులకు సంభవించినట్లు మనకు జరుగవచ్చును. దేవుని క్రమశిక్షణను కలిగియుండుట కొరకు "మనలను మనమే పరీక్షించుకోవాలి" అనగా మనలోని పాపములను గుర్తించి పశ్చాత్తాపం చెందాలి.

కొరింథీ సంఘస్తుల ప్రాథమిక పాపం ఏమిటనగా వారి ప్రేమలో లోపము, వాళ్ళు ఒకరితో ఒకరు పోట్లాడుచూ ఉండటం. వారు ఒకరినిఒకరు పట్టించుకోరు అన్నది ప్రభు భోజనమప్పుడు బయటపడింది. కొంతమంది ఆకలిగొనియున్నప్పుడు మరికొంతమంది భుజించేవారు (1 కొరింథి 11:20-22).

మనం తినే రొట్టె ప్రభు శరీరానికి సాదృశ్యమైయున్నది. అదే ఇప్పుడు సంఘముగా చెప్పబడుతోంది. మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము, ఆవిధంగా మనము ఒక్క శరీరమై యున్నాము అని నిరూపిస్తున్నాము (1 కొరింథీ 10:17చూడుము). దేవుని శరీరమునకు సాదృశ్యమైన ఈ ప్రభురాత్రి భోజనంలో ఐక్యత లేకుండుట, పోట్లాటలతో నిండియుండి పాల్గొనుట ఎంత గొప్ప నేరమో కదా!

ప్రభురాత్రి భోజనంలో మనం పాల్గొనే ముందు, మనం మనతోటి సోదరి, సోదరులతో సరియైన సంబంధం కలిగి ఉన్నామా లేదా అని మనం పరిశీలన చేసుకోవలసి ఉంటుంది.

